# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక



Pallavi Bhonagiri
Insurance Advisor
95330 82971
70137 85232
pallavibhongiri@gmail.com
Karmanghat, Hyderabad
Multi-Line Agent
Motor - Life - Health
We Find Your Best Rate



సంచిక :164 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి, నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగరం గురువారం 18-7 -2024 వెల : .రూ. 5.00




# రైతు రుణ మాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి



రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు

- రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు
- వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్
- ప్రజాభవన్ సమావేశంలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**హైదరాబాద్,17,జూలై(చైతన్యగళం):** రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

-మిగతా 2 లో



## మూసీని ప్రక్షాళన చేయాల్సిందే

20న చర్చా గోష్టిని పెట్టిన సిపిఎం

భువనగిరి

మూసీని ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా కృష్ణా, గోదావరి జలాలను అందించాలని సిపిఎం డిమాండ్ చేసింది. జిల్లా వ్యాప్తంగా భువనగిరి, పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, రామన్నపేట, మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల రైతాంగానికి

-మిగతా 2 లో

## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము



- అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్లాడుతాం
- రాజశేఖర్ రెడ్డి కూడా టిఆర్ఎస్ ఖాళీ అన్నాడు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**సంగారెడ్డి, 17,జూలై(చైతన్యగళం):** పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు

-మిగతా 2 లో



## నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం

- జవహర్ నగర్‌లో కుక్కల దాడిలో బాలుడు మృతి
- ఘటనపై తీవ్రంగా స్పందించిన సిఎం రేవంత్
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

**హైదరాబాద్,17,జూలై(చైతన్యగళం)** హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజూ ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. జిహెచ్ఎంసీ పరిధిలో వీధి కుక్కల దాడిలో మరో బాలుడు బలియ్యాడు. మంగళవారం సాయంత్రం రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి చేసి పీక్కుతిన్నాయి. ఈ దారుణ సంఘటన మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో చోటుచేసుకుంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల

-మిగతా 2 లో

## మాది చేతల ప్రభుత్వం



- టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్.
- ఏకకాలంలో రుణమాఫీ అసాధ్యం అని అసెంబ్లీ సాక్షిగా కేసిఆర్ వ్యాఖ్యానించారు.
- సుసాధ్యం చేసి చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- మాది రైతు పక్షపాత ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం.

**కల్వకుర్తి 17, జూలై(చైతన్యగళం)** 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మాన్య ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారని,ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు అని ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియ గాంధీ తెలంగాణ ఇచ్చారు అని. పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ గారు ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు అని అదే విధంగా రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం నేటి రైతు రుణమాఫీతో సుస్పష్టం అయ్యిందని టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ పేర్కొన్నారు. నేటి సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నాం అని రూ. 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరుతుంది అని ఆయన తెలిపారు.

-మిగతా 2 లో



## ఐదు రోజుల పాటు అతి భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన

హైదరాబాద్,

రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ,

-మిగతా 2 లో



## కేదార్‌నాథ్ ఆలయాన్ని పోలిన ఆలయం

- ఎల్లంపేటలో భూమిపూజ చేసిన ఈటెల

**హైదరాబాద్,17,జూలై(చైతన్యగళం):** ఉత్తరాదిన ఎంతో విశిష్టత కలిగిన దేవాలయాన్ని తెలంగాణలో అందులోనూ హైదరాబాద్ లో నిర్మించబోతున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్ నాథ్ ఆలయాన్ని పోలి ఉండేలా ఒక ఆలయాన్ని నిర్మిస్తున్నారు. మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో బుధవారం ఆలయ నిర్మాణ పనులకు భూమి

-మిగతా 2 లో

# రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి

(మొదటి తరువాయి)

రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ. 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. నేటి సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని, ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము

(మొదటి తరువాయి)

చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాతర్రం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్దతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హామీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు. ప్రభుత్వం తప్పులపై పోరాటం చేస్తామన్నారు..

# నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం

(మొదటి తరువాయి)

కాలనీలో రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబంతోపాటు కాలనీలో విషాదం నెలకొంది. .జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొద్ది నెలలుగా వీధి కుక్కలు సైర విహారం చేస్తున్నాయని?అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వీధికుక్కలు రెచ్చిపోతున్నాయని మండిపడుతున్నారు.హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న టైంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణరహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేకపోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే కాదు ఈ మధ్య కాలంలో ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వీధి కుక్కలు గురించి సమాచారం ఇచ్చేందుకు కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వీటితోపాటు దాడులు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బ్లూక్రాస్ వంటి సంస్థలు, పశు వైద్య నిపుణులోత మాట్లాడాలని సూచించారు. ఇలాంటి ఘటనల్లో ఇతర రాష్ట్రాల్లో ఎలాంటిజాగ్రత్తలు తీసుకుంటూన్నాయి అక్కడ ఎలాంటి విధానాలు అవలంబిస్తున్నారో కూడా తెలుసుకొని వాటిలో మంచి విధానాలు అవలంబించాలన్నారు. కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చే వాళ్లు నిరాశతో వెళ్లే పరిస్థితి ఉండకూడదని సిఎం తేల్చి చెప్పారు.

# మాది చేతల ప్రభుత్వం

(మొదటి తరువాయి)

ఆగస్టులో రూ. 2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తాం అని వివరించారు.ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అందుకే ఏకమొత్తంలో రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నాం అని బాలాజీ సింగ్ తెలిపారు.నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి ప్రజలకు వివరించాలి అని రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని సగర్వంగా చెప్పాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలి



అని ఎక్కడికక్కడ ఒక పండగ వాతావరణంలో సంబరాలు జరపాలి అని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. కేసిఆర్ ఏక కాలంలో రైతు రుణమాఫీ అసాధ్యం అని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు అలానే రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు రుణమాఫీ ఏక కాలంలో చేసి ప్రజా ప్రభుత్వం అని మరోసారి నిరూపించారని అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే చేతల ప్రభుత్వం అని బాలాజీ సింగ్ పేర్కొన్నారు.

# మూసీని ప్రక్షాళన చేయాల్సిందే

(మొదటి తరువాయి)

సాగునీరు అందిస్తున్న మూసీని ప్రక్షాళన చేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా కృష్ణా, గోదావరి జలాలను అందించాలని ఈనెల 20వ తేదీన సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే చర్చా గోష్టిని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కోరారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి హాజరవుతారని తెలిపారు. మూసీ పరీవాహక ప్రాంత రైతాంగం, మేధావులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆయనతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటి సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు ముత్యాలు, లావుడ్య రాజు, రాంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల పాటు
## అతి భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. నిన్న దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ప్రాంతం ఈ రోజు బలహీనపడినట్లు తెలిపింది. రుతుపవన ద్రోణి ఈరోజు జైసాల్మయిర్, కోట, గుణ, కళింగపట్నం తూర్పు ప్రాంతం గుండా మధ్య బంగాళాఖాతం వరకు పయనిస్తూ సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మరో అల్పపీడనం ఈ నెల 19న పశ్చిమ మధ్య దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

# కేదార్‌నాథ్ ఆలయాన్ని పోలిన ఆలయం

(మొదటి తరువాయి)

పూజ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య, కమల్ నారాయణదాసు మహారాజ్ లు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ ఏసీబీ బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన కేదార్ నాథ్ ఆలయాన్ని ఇక్కడ నిర్మించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. చార్ థామ్ యాత్రకు వెళ్లేందుకు వీలుకాని వారెవరైనా ఇక్కడ నిర్మించబోతున్న కేదార్నాథ్ ఆలయాన్ని దర్శించుకోవచ్చని అన్నారు.

# తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

### –అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య



హైదరాబాద్,

రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనందకరమని ప్రముఖ కవి –ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.

# ప్రజా ప్రతినిధులుగా అనుభవించే ప్రతి పదవులు ప్రజలు పెట్టిన బిక్ష

-ప్రతిరోజు 3గంటలు రైతు సమస్యలపై దృష్టి సారించాలి
-రేపటికల్లా దాదాపు12150 మంది రైతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ
-అన్నదాత అభ్యున్నతికి అందరం కలిసి పని చేద్దాం
-చిన్నచిన్న తూములు పెట్టి నీళ్లు మేమే తెచ్చామని చెప్పుకుంటే గత 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో కట్టిన ప్రాజెక్టుల మాటేమిటి
-వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జులై 17 (చైతన్య గళం):
అన్నదాతల శ్రేయస్సు, అభివృద్దే, ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటల సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి మార్కెట్ యార్డులో నూతనంగా నియమితులైన అధ్యక్ష ఉపాధ్యక్ష డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని గురువారం మధ్యాహ్నం నాటికి లక్ష రూపాయల వరకు రుణాలున్న ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మొదటి వారంలో రూ .లక్ష యాభై రెండో వారం 2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని రైతులెవ్వరు అధైర్య పడకూడదని రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు.రుణమాఫీ అమలు అవుతుందా అన్న కొందరు నాయకులకు రేపు మధ్యాహ్నం లోగా సమాధానం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీ లోపే అందరూ రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద కాలువలకు తూముల ఏర్పాటు చేసి మేమే నీళ్లు తీసుకువచ్చామన్న విధంగా ప్రచారం చేసిన గత పాలకులకు 70 ఏళ్ల చరిత్రలో రైతు శ్రేయస్సు కోసం కట్టిన నాగార్జునసాగర్ కోయిల్ సాగర్ శ్రీశైలం ప్రాజెక్టు సరళ సాగర్ జూరాల లాంటి ఎన్నో ప్రాజెక్టులు సమాధానం చెబుతాయని ఆయన అన్నారు.కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన ఒకే ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిన సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు.ప్రజా ప్రతినిధులుగా తాము అనుభవిస్తున్న పదవులన్నీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని వారి శ్రేయస్సు కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా మొదట ఆయన మార్కెట్ యార్డ్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి డైరెక్టర్లు అందరిని శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి న్యాయం అందాలి

– చిన్నమ్మ థామస్




వనపర్తి జులై 17 (చైతన్య గళం):
బుధవారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి న్యాయం అందించబడినప్పుడే రాజ్యాంగం యొక్క లక్ష్యం సహకారం అవుతుందని అన్నారు.విద్యార్థులు తమ హక్కులను మరియు బాధ్యతలను తెలుసుకొని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారికి సూచించారు.సీఏ కవిత మాట్లాడుతూ సమాజంలోని ప్రతి పౌరునికి న్యాయం పొందే హక్కు ఉందన్నారు. అడ్వకేట్ కృష్ణయ్య మాట్లాడుతూ హక్కులు ఉల్లంఘించబడినప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయించాలని తెలిపారు.కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ అల్విన్ మాట్లాడుతూ విద్యార్థులు వారి యొక్క హక్కులు మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం పీర్లగుట్ట వద్ద ఉన్న దర్గా ను సందర్శించి భక్తులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఆల్విన్, సోషల్ మొబిలైజర్ రజనీకాంత్, సిబ్బంది శ్రీలక్ష్మి, మింథా రోస్ థామస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గట్టుమీనయ్య పీర్ల నిమజ్జనం

–పాల్గొన్న బిఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్



వనపర్తి జులై 17 (చైతన్య గళం):
తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న పీర్లగుట్ట ఇమామ్ హుస్సేన్ పీర్లు భక్తుల కేరింతల నడుమ ఘనమైన వీడ్కోలుతో నిమ్మజనానికి తరలివెళ్ళాయి.నిమజ్జనం సందర్భంగా జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కౌన్సిలర్.బండారు కృష్ణ,యువత అధ్యక్షులు సూర్యవంశపు గిరి,యుగంధర్ రెడ్డి,స్టార్ రహీమ్, ద్యానియలు తదితరులు ఊరేగింపులో పాల్గొన్నారు.ఇమామ్ హుస్సేన్ సోదరులు లోక కళ్యాణం కోసం ప్రాణాలు అర్పించిన సందర్భంగా వారి త్యాగాల ఫలితమే పీర్ల పండుగ అని హిందూ ముస్లిం సోదరులు కలసి ఐక్యమత్యంతో జరుపుకొనే ఏకైక పండుగ అని నందిమల్ల అశోక్ అన్నారు.నిమజ్జనం ప్రశాంతంగా నిరహించేందుకు సహకరిస్తున్న పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన RMP, PMP వైద్యులు

తుర్కయాంజల్ జులై 17 (చైతన్య గళం):
ఇబ్రహీంపట్నం , తుర్కయాంజల్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ వైద్యులను ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలను ఇస్తామని ప్రకటించారు ఇందుకు కృతజ్ఞతగా వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ తుర్కయాంజల్ లో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యులు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ ఉక్కుల మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ , రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్రెడ్డి రంగారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్ఎంపి వైద్యులను గత పది సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తించి ట్రైనింగ్ ఇచ్చారని గుర్తు



చేశారు. ట్రైనింగ్ అనంతరం ఆర్ఎంపీలను పట్టించుకున్న ప్రభుత్వం లేదన్నారు. తెలంగాణ వస్తే మన బతుకులు మారుతాయని తెలంగాణ ఉద్యమంలో ఆర్ఎంపీల పాత్ర ఉందన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ రోజు కూడా ఆర్ఎంపీలను గుర్తించిన పాపాన పోలేదన్నారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు సేవ చేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో ఆర్ఎంపి పి.ఎం.పి లపై సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆర్ఎంపీలను ఆదుకుంటామని చెప్పడం సంతోషంగా ఉంది గ్రామాల్లో వైద్య సేవలు అందించే ఆర్ఎంపి పిఎంపీలకు సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పారు అందుకు సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ల రద్దు కోసం పోరాటం

-ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష

వనపర్తి జులై 17 (చైతన్య గళం):
దేశంలో కార్మికుల సాధించుకున్న 48 చట్టాలను నాలుగు కోడ్ లుగా కేంద్రం విభజించిందని వాటి రద్దు కోసం కార్మిక లోకం పోరాడాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శిక్షణా తరగతుల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడారు. 1920 , అక్టోబర్ 31న ఏఐటీయూసీ, కార్మికుల హక్కుల కోసం, స్వాతంత్రం కోసం పోరాటం చేసిందన్నారు. దశాబ్దాల పోరాట ఫలితంగా కార్మికుల కోసం 48 కార్మిక చట్టాలను సాధించిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కార్మికుల హక్కులను కాలరాస్తూ వస్తుందన్నారు. 48 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి నిర్వీర్యం చేసిందన్నారు. బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను రైతు కార్మిక వ్యతిరేక విధానాలను




అనుసరిస్తోందన్నారు. రైతులకు వ్యతిరేకంగా నాలుగు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిందన్నారు. రైతులు రెండేళ్లు ఉద్యమిస్తే ఆ చట్టాలను రద్దు చేసిందన్నారు. రైతుల స్ఫూర్తితో కార్మికులు నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేదాకా అలుపెరుగని పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కార్మికులను పోరాటాలకు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ లక్ష్యం కోసం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కార్మికులకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా కేంద్రం సింగిల్ విండో హాల్లో ఆగస్టు 3, నాలుగు తేదీల్లో శిక్షణా తరగతులను నిర్వహించి చైతన్యం నింపనున్నామన్నారు. తరగతులకు జిల్లాలోని కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ అధ్యక్షులు జే రమేష్, ఎత్తం మహేష్, ఎత్తము విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం సవార్ల సందడి



ఇబ్రహీంపట్నం జూలై 17 (చైతన్య గళం):
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో మొహర్రం ఉత్సవాలు ఘనంగా ముస్లిం సోదరులు నిర్వహిస్తున్నారు. మొహరం పండుగ నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో సవార్ల సందడి నెలకొంది. మతసామర్యసానికి అతీతంగా అన్ని ప్రాంతాల్లోని ప్రజలు మొహరం వేడుకలు జరుపుకుంటున్నారు.సవార్లు, డోల్లు, డుమ్కిలతో ఊరేగింపులు నిర్వహించారు. యాచారం మండలం నక్కర్త మేడిపల్లి కి చెందిన భక్తులు పీరీలను ఊరేగించరు.అనంతరం పీరీలను నిమజ్జనం చేశారు.





# రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం జూలై 17 (చైతన్య గళం): ఇది రైతు రాజ్యం. రైతు దేశానికి వెన్నెముక. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృడ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ విముక్తి కల్పించి, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ (క్యాంపు ఆఫీస్ ) ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం. ఆగష్టు 15వ తేదీ లోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ అంతకంటే నెల రోజుల ముందుగానే హామీని నిలబెట్టుకుని రైతన్నల విషయంలో తమ నిబద్ధతను చాటుకున్నామన్నారు. జూలై 18వ తేదీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని, రైతు ఋుణ ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజుగా అభివర్ణించారు. అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్ర బాగుంటుంది. వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదన్నారు.లమాది రైతు రాజ్యం.. ప్రజా పాలన అని చెప్పారు .ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయం తక్షణమే పూర్తి చేయాలని, మధ్యలో నిలిచిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# అంగన్వాడీ కార్మికుల రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటనను స్వాగతిస్తున్నాం

**-సీపీఐ, ఏఐటీయూసీ**

**కుత్బుల్లాపూర్ జూలై 17( చైతన్య గళం)**

అంగన్వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్ ను 50 వేల నుండి 2 లక్షలు,లక్ష రూపాయలు పెంచుతామని నిన్న మంత్రి సీతక్క ప్రకటించడాన్ని సీపీఐ, ఏఐటీయూసీ గా స్వాగతిస్తున్నాంని కేవలం ప్రకటనల వరకే పరిమితం కాకుండా వెంటనే జి. ఓ జారీ చెయ్యాలని నేడు జగతగిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఏసురత్నం మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్నో ఉద్యమాలు చేశామని, కానీ గత ప్రభుత్వం అంగన్వాడీ కార్మికుల పై నిర్బంధం పెంచిందని,చివరికి ఎన్నికల సమయంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అంగన్వాడీ సమస్యల పై అప్పటి మంత్రి




హరీష్ రావ్ తో అనేక సార్లు చర్చలు జరిపిన శూన్యమేనని అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి 6 నెలలు గడిచినా ప్రకటించక పోవడం వల్ల గత నెల రోజులుగా అంగన్వాడీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తుంటే స్పందించి నిన్న మంత్రి ప్రకటించడం ఇది కార్మికుల విజయమని అన్నారు. ప్రభుత్వ భూముల,చెరువుల పరిరక్షణ కొరకు ఏర్పాటు చేసిన హైడ్రా నేతృత్వంలో భూములు, చెరువుల కబ్జాలను అరికట్టాలని,నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరికిచెరువు, మహాదేవ పురంలో అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని చెప్పాడని సీపీఐ గా స్వాగతిస్తూ ఆ రెండు నిర్మాణాలే కాకుండా సర్వే నెంబర్ 348/1, వెంకటేశ్వర దేవలయా స్థలం,సర్వే నెంబర్ 326,342,329,307,119, ఆదే విదంగా ప్యాక్స్ సాగర్, గంధం చెరువు,అంబిర్ చెరువు, సురారం చెరువు చిన్న చితక చెరువులు అనేకం కబ్జా అయ్యాయని వాటి వివరాలను హైడ్రా కమిషనర్ కి సీపీఐ ఆధ్వర్యంలో ఇస్తామని తెలిపారు. కబ్జాదారుల పై చర్యలు తీసుకొని వారి చేతిలో మోసపోయిన బాధితులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐకోశాధికారి సదానంద, కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్,మునిసిపల్ అధ్యక్షుడు రాములు, శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, ఏఐటీయూసీ నాయకులు సామెల్, రామస్వామి పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి వ్యాపార సముదాయాలు అలంకారప్రాయం

**-పట్టణ స్వర్ణకారులకు ఇబ్బంది రాకుండా చూసుకోవాలి**

**-చందనా బ్రదర్స్ వ్యాపార సముదాయ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి జులై 17 (చైతన్య గళం): అభివృద్ధి చెందుతున్న పట్టణాలకు వ్యాపార సముదాయాలు అలంకారప్రాయంగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన చందనా బ్రదర్స్ వారి జ్యువెలరీ, వస్త్ర మందిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణం మొదటినుంచి బంగారు వ్యాపారానికి ఎంతో ప్రాముఖ్యత గాంచిందని ఇలాంటి పట్టణంలో ఏళ్ల తరబడి వ్యాపారం చేసే స్వర్ణకారులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో వ్యాపారాన్ని కొనసాగించాలని చందనా బ్రదర్స్ యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు.వ్యాపార సముదాయంలోను స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగువారి తొలి పండుగ తొలి ఏకాదశి



నిజాంపేట్ జులై 17 (చైతన్య గళం) తొలి ఏకాదశి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీనివాస్ నగర్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర దినమున ప్రజలు అందరిపై శ్రీ మహా విష్ణువు అనుగ్రహం ఉండాలని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ అందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

# రేపే రుణమాఫీ నిధులు విడుదల

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**-ప్రతి మండలంలో భారీ ఎత్తున రుణమాఫీ సంబరాలు, హాజరుకానున్న ఎమ్మెల్యే**

వనపర్తి జులై 17 (చైతన్య గళం): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన రుణమాఫీ హామీను నిలబెట్టుకునే క్రమంలో మూడు విడతల్లో రెండు లక్షల లోపు ఉన్న మాఫీ చేస్తాం అని ప్రకటించిన ప్రభుత్వం ,ఆ ప్రక్రియలో భాగంగా గురువారం సాయంత్రం నాలుగు గంటల లోపు రాష్ట్రవ్యాప్తంగా లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ కి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెలాఖరులోగా లక్షన్నర వరకు, ఆగస్టు లోపు 2 లక్షల వరకు రుణమాఫీ చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.పదేళ్లు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం కేవలం 28 వేల కోట్ల రూపాయల మాత్రమే మాఫీ చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే క్రమంలో ఈ ఒక్క సంవత్సరం నలభై వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం జులై 17 (చైతన్య గళం): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో కొద్దిరోజుల కిందట ఉద్దగిరి ఎల్లయ్య మరణించడం జరిగింది,వారి కుటుంబానికి భరోసాగా నిలవడానికి నిమ్మల ఎల్లయ్య గౌడ్ జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు నిమ్మల శోభన్ గౌడ్ 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్ నిమ్మల నరేష్ గౌడ్,మస్కు పెద్ద నరసింహ,మస్కు బుచ్చయ్య,మస్కు ముత్యాలు,బాలకృష్ణ గౌడ్,కొరబోయిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్



ఎల్బీనగర్ జూలై 17 (చైతన్య గళం): ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని వాకబు చేశారు. కాగా, గత కొన్ని రోజులుగా సుధీర్ రెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.హైదరాబాద్ ఏఐజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని బుధవారం కేటీఆర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, సుధీర్ రెడ్డి సతీమణి కమల తదితరులు ఉన్నారు.

# కేతావత్ వీర్యా -హాషా నాయక్ దంపతుల విగ్రహాలకు బిఎల్ఆర్ నివాళి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 17 (చైతన్య గళం): మిర్యాలగూడ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తల్లి తండ్రులు కేతావత్ వీర్యా- హాషా నాయక్ దంపతుల రెండవ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు ఉపేక్షించేది లేదు



కుత్బుల్లాపూర్ జూలై 17 (చైతన్య గళం): న్యూ లాల్ బహదూర్ నగర్ అసాంఘిక కార్యకలాపాల నివారణకు జరిగిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల సిఐ మల్లేష్, ఎస్సై ఆంజనేయులు, బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్తా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి కోశాధికారి బాలస్వామి గౌడ్ మరియు కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తైక్వాండో కరాటే పోటీలల్లోజమాల్ 7వ తరగతి లిటిల్ హర్ట్స్ స్కూల్ గోల్డ్ మెడల్ సాధించాడు





అచ్చంపేట జూలై 17 (చైతన్య గళం): నాగర్ కర్నూల్ జిల్లా..అచ్చంపేటలో నిన్న పటేల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి తైక్వాండో కరాటే పోటీలల్లో గెలుపొందిన వారికీ బహుమతులు ప్రధానం చేశారు. .వారిలో అద్భుతమైన ప్రతిభ కనబర్చిన పట్టణానికి చెందినా అర్శమొలల డాక్టర్ జమీల్ కుమారుడు (జమాల్ 7వ తరగతి లిటిల్ హర్ట్స్ స్కూల్) విద్యార్థి పోటీలో గోల్డ్ మెడల్ సాధించాడు..ఆ విద్యార్థికి అచ్చంపేట మసీద్ కమిటి సదర్ సిద్దిఖ్, హాజీ, రిపోర్టర్ తాహెర్, మాజీ ఎంపిపి రామనాథం కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించారు. అలాగే ఈనెల 19 నుండి 21 వరకు మంచిర్యాల జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి తైక్వాండో కరాటే పోటీలకు జమాల్ ఎంపికయ్యాడు..